ఒకే పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు మోడల్ పాఠశాలకు

విశాలాంధ్ర-భోగాపురం: ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు పెరుగుతున్నాయి. ఒకే ప్రాథమిక పాఠశాల నుంచి 5 మంది విద్యార్థులు మోడల్ పాఠశాలలో ప్రవేశం సాధించి ఔరా అనిపించారు. మండలంలో కొంగవానిపాలెం ప్రాథమిక పాఠశాలకు చెందిన 6 గురు విద్యార్థులు మోడల్ పాఠశాలలో నిర్వహించిన పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో ఐదుగురు విద్యార్థులు 6 వ తరగతి ప్రవేశం కోసం సీట్లు సాధించారు. వీరిలో కోరాడ జోష్న,కొరడా సుష్మిత, కొరడా అనురాధ,కె. చాందిని, కె.దుర్గాప్రసాద్ లు సీట్లు సాధించారు. తమ పాఠశాలకు చెందిన 5 గురు విద్యార్థులు మోడల్ పాఠశాలలో సీట్లు సాధించడం ఆనందంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. రాజేశ్వరి, ఉపాధ్యాయులు ఆళ్ల వెంకటేష్,పబ్బిరెండి శివ ప్రసాద్, పేర్కొన్నారు. విద్యార్థుల శిక్షణ నిచ్చిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపి పిల్లలను గ్రామస్తులు అభినందించారు. ..

లోకం నాగమాధవికి మంత్రి పదవి..?

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల అసెంబ్లీ నుంచి అఖండ విజయం సాధించిన లోకం మాధవికి మంత్రి పదవి దక్కే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఈనెల 12న చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో అధిష్టానం నుంచి మాధవికి పిలుపు వచ్చింది. రాష్ట్రంలో ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలో 21 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలలో జనసేన అభ్యర్థులు విజయదుంధుభి మోగించారు. జనసేన పార్టీ మంత్రివర్గంలో చేరుతుందని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేనకు 3 లేదా 4 మంత్రి పదవులు దక్కే అవకాశం ఉంది. జనసేన గెలిచిన 21 అసెంబ్లీ స్థానాలలో లోకం మాధవి ఒక్కరే మహిళ, వీర మహిళ కోటాలో మాధవికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది. అలాగే జనసేన అసెంబ్లీ టికెట్లు ప్రకటించిన సమయంలో మాధవి పేరే పవన్ కల్యాణ్ తొలుత ప్రకటించారు. పవన్ కల్యాణ్ మాధవికి అంత ప్రాధాన్యత ఇస్తున్నారు. నెల్లిమర్ల నియోజకవర్గం ఏర్పడి నాలుగు ఎన్నికలు అయ్యాయి. మాధవికి మంత్రి పదవి దక్కితే నెల్లిమర్ల నియోజకవర్గం నుంచి మహిళ ఎమ్మెల్యేనే కాకుండా తొలి మహిళా మంత్రిగా రికార్డు నమోదు కానుంది. బీసీలు ఎక్కువగా ఉన్న నెల్లిమర్ల నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి బడ్డుకొండపై 38,840 ఓట్ల మెజారిటీతో ఓసి మహిళ అయిన లోకం మాధవి అఖండ విజయం సాధించారు. ఎన్నికల ప్రచారంలో మాధవి మహిళలు, నిరుద్యోగ యువతను ఆకట్టుకున్నారు. గెలిచిన వెంటనే ఆమె నియోజకవర్గంలో కుటీర పరిశ్రమలు స్థాపించి మహిళలకు, యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ప్రకటించారు. మాధవికి అమాత్య పదవి దక్కితే నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తోందని స్థానికులు అంటున్నారు. మాధవికి మంత్రి వస్తోందో రాదో ఈనెల 12న తేలనుంది.

రైస్‌మిల్లుల్లో విష సర్పాలు

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లోగల రైస్‌మిల్లుల్లో విషపాములతో నిండి ఉండడంతో పలువురు భయాందోళనకు గురవుతు న్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పందికొక్కుల కోసం, ఎలకలు కోసం, ఆహారం కోసం మిల్లు ల్లోకి విషసర్పాలు వస్తున్నాయని ఆరోపిస్తున్నారు. అలాగే రోజు కంటికి కనబడకుండా వెళ్ళిపోతూ ఉంటాయి. రోజు లాగే ఆదివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో మిల్లులో పనిచేసే కళాసీలు యదావిధిగా తెల్లవారు జామున తలుపులు తెరిచే సమయానికి నాగుపాములు గేట్ బయటకు రావడం చూసిన కళాసీలు భయాందోళనతో పరుగులు తీసారని అన్నారు. పాము ఎంతకీ కదలకపోవడం తో రైస్‌మిల్లులోని వారు ఆందోళనచెబదారు. అప్పటికి పాము ఆహారం ఎక్కువ అయ్యి పూర్తిగా కధలలేక అక్కడే బుసలు కొడుతూ పడగెత్తడం చూసి బయట గ్రామం నుంచి పాములు వెళ్లగొట్టే వారిని పిలిచి పామును చాకచక్యంగా బయటకు పంపించాల్సి వచ్చింది. ఇలా ఈ రైస్ మిల్లులలో విష పాములు లోపల ఎక్కడుంటాయో తెలియక అడుగేస్తే కాటు వేసే ప్రమాదం ఉంది. మిల్లులో పనిచేసే ఓనర్లు, కళాసీలు వీటి విషయంలో జాగ్రత్తలు పాటించాలని, అలాగే అవి లోపలకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

కస్తూరిబాయ్ స్కూల్‌లో నిలిచిన పనులను త్వరతిగతిగా పూర్తిచేయాలి

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో కుమ్మరి పేట గ్రామంలో కస్తూరి బాయ్ స్కూల్ నాడు-నేడు రెండో విడతలో అదనపు గదులకోసం మంజూరైన పనులు సకాలంలో పూర్తవక నిలిచిపోయాయని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.. కస్తూరిబాయ్ స్కూల్‌లో నిలిచిన పనులు పూర్తి చేసేది ఎవరు. పనులు పూర్తి అవ్వకుండా సకాలంలో నిలిపివేసింది ఎందుకు. మంజూరైన నిధులు ఎం అయ్యాయి. పైన నిర్మించిన గదులు ఎప్పుడు పూర్తి చేస్తారు ఇటువంటి అనేక ప్రశ్నలకు ఎవరు సమాధానం చెబుతారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.. నేటి నుండి విద్యాలయాలు తెరవనున్నారని, త్వరతిగతిగా పనులు పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో శ్రీ చైతన్య కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : ఇటీవల విడుదలైన జేఈఈ ఫలి తాలలో శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబడచినట్లు జోనల్ ప్రిన్సిపల్ కె శ్రీధర్ తెలిపారు. వీటిలో డి శ్రీనిధి 43, బి సందీప్ 1238, ఎన్ నాగ ఈశ్వరరావు 1787 ర్యాంకులు సాధించారని తెలిపారు. ఇప్పటికే శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు ఎన్నో ఉన్నత ఫలితాలను సాధించారన్నారు. ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఏఓకే మధు, ప్రిన్సిపల్స్ డి విశ్వేశ్వరరావు,ఆర్ శ్రీధర్ రావు, సిహెచ్ రాంబాబు, అభినందనలు తెలిపారు.

జనసేన పార్టీ కార్యకర్తకు రూ.10 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం గొల్లపల్లికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త వంగపండు శంకరరావు కుటుంబానికి జనసేన పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, జనసైనికులు సహకారంతో 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. జనసేన పార్టీ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మండే ఎండలు .. వర్షాలకై ఎదురుచూపులు

అల్లాడిపోతున్న ప్రజలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : గత మూడు రోజులుగా ఎండలు భగభగ మండిపోతు న్నాయి. ఒక్కసారిగా పెరిగిన ఉష్ణతాపానికి ప్రజలు అల్లాడిపోతున్నారు. ఏప్రిల్, మే నెల దాటి జూన్ నెలలో మృగశిర కార్తె వచ్చిందన్న ప్రజలకు తీవ్ర నిరాశ ఏర్పడింది. ముఖ్యంగా రైతులు తమ పంటలు పండించుకునేందుకు వర్షాలు పడతా యని వేచిచూస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా గత మూడు రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ఇప్పటికే 35 నుండి 40 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు పెరగడంతో ప్రజలంతా భీతిల్లుతున్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున అత్యవసర సమయంలో తప్ప మిగిలిన సమయా ల్లో ఇంటికే పరిమితం అవ్వాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఎండల తీవ్రత కారణంగా పిల్లలు, వృద్ధులు పలు అవస్థలు పడుతున్నారు. వీరిపై తీవ్రమైన ప్రభావం చూపించే అవకాశం ఉన్నందున సాధ్యమైనంత వరకు పిల్లలు ,వృద్ధులు బయటికి వెళ్లకుండా చూసుకోవాలని వైద్యులు తెలుపుతున్నారు. ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున బయటికి వెళ్లిన వారంతా మంచినీళ్లు,మజ్జిగ, గంజి , నిమ్మరసం వంటివి తీసుకుంటే మంచిది శరీరంలో నీరు చెమట రూపంలో బయటకు పోయి డిహైడ్రేషన్ అయ్యే ప్రమాదం ఉన్నందున ప్రతి అరగంటకు ఒకసారి మంచినీళ్లు మజ్జిగ లేదా చల్లని పానీయాలు తీసుకోవడం మంచిది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండడంతో రోడ్లన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి.బయటికి వెళ్లే సమయంలో గొడుగు తెల్లని పలుచటి చేనేత వస్త్రం ధరించడం మంచిది. దూరప్రాంతాలకు వెళ్లే వాళ్లంతా ఉదయం లేదా సాయంత్రం వెళ్లాలని పలువురు తెలుపుతున్నారు ఈ ఎండల తీవ్రతకు ముఖ్యంగా రిక్షా,ఆటో సామాన్య కార్మికులంతా తీవ్ర అవస్థలకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా వరుణుడు కరుణించి వర్షాలు పడేలా చూస్తారని ఆశిద్దాం.

కన్నుల పండువగా సీతారామ కళ్యాణం

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో కన్నులపండుగగా సీతారామ కళ్యాణం నిర్వహించారు. ఆదివారం ఉదయం పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీహర్ష, తేజాల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ సీతారాములకు కళ్యాణం భావించారు. ఈ ఉత్సవంలో ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

ఎస్‌కోట టీడీపీ విజయంలో ఆయనే ' రియల్ హీరో '

ఆప్యాయత, అభిమానాలే ఆయన బలాలు
ఎన్నికలలో ఆయనదే కీలకమైన పాత్ర
కూటమి పార్టీల సమన్వయంలో విశేష కృషి

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలోనే ఎస్‌కోట నియోజకవర్గానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈనియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా చెబుతారు. కానీ అటువంటి ఎస్‌కోట గత ఎన్నికలలో చేజారిపోయింది. కానీ ఈసారి ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో టీడీపీ అభ్యర్థి కోళ్ళ లలితకుమారిని గద్దెనెక్కించారు. ఇంతటి భారీ విజయం వెనుక ఓ ముఖ్యనేత పాత్ర కీలకమనే చెప్పాలి. వాస్తవానికి ఎస్‌కోట టీడీపీ విజయంలో ఆయనే 'రియల్ హీరో'గా నియోజకవర్గ ప్రజలు చెప్పుకుంటున్నారు. ఆయనే కోళ్ళ రాంప్రసాద్. ప్రస్తుత ఎమ్మెల్యే లలితకుమారి భర్త.. ప్రతీ మగవాడి విజయం వెనుక ఒక మహిళ ఉంటారని పెద్దలు చెబుతారు. అలాగే ఒక మహిళ ఉన్నత పదవులు అలంకరించడానికి భర్త తెరవెనుక చేసే పాత్ర ఎంతో కీలకమైనదని కోళ్ళ దంపతులను చూస్తే అర్థమవుతుంది. 2014 ఎన్నికలలో అధికార పార్టీని ఢీకొట్టేందుకు ముందునుంచి తగిన ప్రణాళికను రాం ప్రసాద్ సిద్ధం చేసుకున్నారు. రాష్ట్ర పార్టీ చేసిన కూటమి ఒప్పందాలను గౌరవిస్తూ స్థానికంగా ఉన్న జనసేన, బీజేపీ నేతలను తగిన విదంగా గౌరవించారు. దీంతో కూటమి పార్టీల నేతలు పూర్తి స్థాయిలో సంతృప్తిగా పనిచేసారు. అలాగే నియోజకవర్గంలో లలితకుమారి రోజంతా పర్యటన చేస్తుండగా, గ్రామాలలో ఉన్న అసమ్మతిని చల్లార్చేందుకు రాత్రి పూటనిద్ర లేకుండా కష్టపడ్డారు. ఎవరినీ ఇబ్బంది పెట్టకుండానే వారి మనస్సులను ముందుగానే రాంప్రసాద్ గెలుచుకున్నారు. ప్రత్యర్థులు సైతం ఆయన కదలికలను గుర్తించలేకపోయారు.

రాము 'అన్నయ్య' అనగానే పలికే వ్యక్తి..

నియోజకవర్గంలోని ఏవర్గానికి చెందిన వారైనా ఆయనను అన్నయ్యగానే సంభోదిస్తారు. ఆయన ఇంటి వద్ద ఆయనను చూడగానే ఇంట్లో వ్యక్తిని చూసినంత ఆనందం కలుగుతుంది. ఆయన ఆప్యాయతతో కూడిన పలకరింపు అక్కడకు వచ్చేవారిమనస్సు పొంగిపోతుంది. వార్డు మెంబర్ అయితే ఎంతో గర్వంగా ఫీలయ్యే ఈరోజులలో కోళ్ళ దంపతులకు ఎటువంటి భేషజాలు లేకపోవడం పట్ల నియోజకవర్గ ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. తాము మంత్రి పదవి రేసులో ఉన్నామనే విషయాన్ని కూడా వారు పట్టించుకోరు. అధిష్టానం ఆదేశాల మేరకే తాము పనిచేస్తామనే చెప్పే నిగర్విగా రాం ప్రసాద్‌ను చెప్పుకోవచ్చు.. ప్రస్తుతం నియోజకవర్గంలో ఆయనే హాట్ టాపిక్‌గా మారారు.

ఇరానీ టి పాయింట్ పెట్టిన జన సేనాని

ఉచితంగా టీ పంపిణీ

విశాలాంధ్ర-గజపతినగరం : జనసేన నీకోసం పవన్ కళ్యాణ్ అభిమానం మేరకు గజపతినగరం మెయిన్ రోడ్ లో జనసేన అభిమాని టీ కొట్టు పెట్టి ఆదివారం అందరికీ టీ ఉచితంగా పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో జనసైని కులు పాల్గొన్నారు.

లోకం మాధవిని కలిసిన చీపురుపల్లి జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ విసనగిరి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే లోకం మాధవిని జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు గౌరవ పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞత అభినందనలు తెలి యజేసారు. కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు తోపాటు గుర్ల మండల పార్టీ అధ్యక్షులు యడ్ల సంతోష్ జనసేన సీనియర్ నాయకులు అట్టాడ కనకం నాయుడు కర్ణపు కనకరాజు జనసేన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అక్షరయోధునికి అశ్రు నివాళులు

విశాలాంధ్ర-విజయనగరం అర్బ న్ : ఈనాడు గ్రూప్ సంస్థల అధి నేత, మీడియా మొఘల్, పద్మ విభూషణ్ చెరుకూరి రామోజీ రావు మృతి పట్ల ఆదివారం విజయనగరం పట్టణం 18వ డివిజన్ ఇన్చార్జి దుంప పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామోజీరావు ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి అక్షర యోధుడుగా ఒక మార్గదర్శిగా నిజాయితీ విలువలతో కూడిన జర్నలిజంతో తెలుగువారి గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. తెలుగు జర్నలిజాన్ని ఓ మలుపు తిప్పిన ఘనత రామోజీరావుకు దక్కుతుందని అన్నారు. ఎన్నో మరపురాని సినిమాలు నిర్మించి, రామోజీ ఫిలింసిటీ నిర్మించి సినిమా రంగానికి ఎంతో సేవ చేశారని పేర్కొన్నారు. జర్నలిజం, సాహిత్యంలో ఆయన అందించిన సేవలకు గాను పద్మభూషన్, పద్మవిభూషన్ అందుకున్నారని అన్నారు. ఆయనకు సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేనా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

రామోజీరావు మరణం మీడియా రంగానికి తీరని లోటు

- ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు, టిడిపి నేత డా.సుంకరి రమణమూర్తి

- రామోజీ మృతికి పలువురి సంతాపం

గుర్ల : భారతదేశం ఒక మీడియా దిగ్గజాన్ని కోల్పోయిందని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు, టీడీపీ నాయకులు డాక్టర్ సుంకరి రమణమూర్తి అన్నారు. విజయనగరం జిల్లా, గుర్లలో ప్రెస్ క్లబ్ వద్ద తెలుగుదేశం, జనసేన, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన, గుర్ల ప్రెస్ క్లబ్ సభ్యులు సంయుక్తంగా రామోజీరావు కి ఆదివారం శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనాడు, ఈటివి సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మరణం మీడియా రంగానికి తీరని లోటన్నారు. తెలుగు పత్రికా రంగానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత రామోజీరావుకే స్వంతం అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీ సెల్ కార్యదర్శి వెన్నె సన్యాసినాయుడు మాట్లాడుతూ ఈనాడు , ఈటివి మీడియా సంస్థల ద్వారా క్షేత్ర స్థాయి ప్రజా సమస్యలను ప్రభుత్వాల దగ్గరకు తీసుకెళ్లడంలో ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్

మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలే కాకుండా యావత్ భారత దేశం ఒక మీడియా దిగ్గజాన్ని కోల్పోయిందన్నారు. జనసేన విజయనగరం కో ఆర్డినేటర్ కోట్ల కృష్ణ మాట్లాతూ రామోజీరాజు ఎంతో మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను భారత దేశానికి అందించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరడంతో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముందుగా రామోజీరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాసేపు మౌనం పాటించి రామోజీరావు ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుదుని ప్రార్థించ్చారు. రామోజీరావు అమరహే అంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యమంలో జనసేన సీనియర్ నాయకులు దంతులూరి రమేష్ రాజు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్లో రాజకీయ చైతన్యం తేవడంలో రామోజీరావు కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గుర్ల మండల అధ్యక్షులు చెనమల్లు మహేశ్వర రావు, నాయకులు నాగులపల్లి నారాయణరావు వల్లూరు భాస్కరరావు, సుంకరి ఉపేంద్ర సీనియర్ పాత్రికేయులు తవుడు సూర్యనారాయణ, రామారావు , లక్ష్మం నాయుడు, పైడినాయుడు, రామునాయుడు, భాస్కరరావు నరసింహమూర్తి, శంకర్, ఈశ్వరరావు, గేదెల సత్యనారాయణ, విద్యార్థి సేన నాయకులు సుంకరి నారాయణరావు మీసాల

రామచంద్రరావు ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

ఒరిస్సా హైకోర్టు జడ్జ్ శ్రీ రమన్



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఇటీవల ఉద్యోగ పదవీ విరమణ పొందిన పి రామచంద్రరావును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఒరిస్సా హైకోర్టు జడ్జ్ ఎం శ్రీరమన్ అన్నారు. ఆదివారం స్థానిక జడ్పీ కార్యాలయంలో శిష్టకరణ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బి బాలభాస్కరరావు ఆధ్వర్యంలో పుష్కర ఉత్సవం, రామచంద్ర రావు శిష్టకరణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాలకు విచ్చేసిన ఒరిస్సా హైకోర్టు జడ్జి శ్రీ రమన్ మాట్లాడుతూ శిష్టకరణ, ఉద్యోగుల తో పాటు మిగిలిన వారు సమస్యలపై మాట్లాడడం ఎంతో అభినందనీయమన్నారు. ఉద్యోగం విషయంలో ఎన్నడూ నిబద్ధత పని చేశారన్నారు. ఇతని సన్మాన కార్యక్రమానికి ఇంతమంది ఉద్యోగులు రావడం అతను చేసిన సేవకు నిదర్శనం అన్నారు. ఇటువంటి కార్యక్రమానికి తనను పిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం అనూష పట్నాయక్ మాట్లాడుతూ ఇతను ఉద్యోగుల సమస్యలతో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు ఇటువంటి నిబద్ధత కలిగిన వ్యక్తుల సన్మానానికి పిలవడం తన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. రాష్ట్ర నాయకులు మహంతి పట్నాయక్ మాట్లాడుతూ ఓబీసీ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు 12 సంవత్సరములుగా శిష్టకరణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్నో సేవా కార్యక్రమాల నిర్వహించడం అభినందనీయమన్నారు. సన్మాన గ్రహీత పి రామచంద్రరావు మాట్లాడుతూ తన సర్వీస్ లో ఎన్నో విజయాలు సాధించాలంటే దానికి కారణం శిష్టకరణ ఉద్యోగుల సంక్షేమ సంఘం అన్నారు. కానున్న కాలంలో తమ కులస్తులకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఉద్యోగులతో పాటు తమ కులస్తులకు ఎప్పుడు ఏ సమయం లోనైనా సమస్య వస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాను ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జేబీఎస్ ప్రసాదరావు, బి అప్పల నరసయ్య, ఏ చంద్రమౌళి, ఎం విశ్వేశ్వరరావు, డి ప్రసాద్ రావు, ఎంపీ తిరుపతిరావు, టి భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ యువ నేతలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని టీడీపీ యువనేతలు ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని ఉద్యోగస్తులు, జిల్లాలోని వివిధ ఉద్యోగ సంఘాల నేతలు తరలి వచ్చి ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలు, దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తన విజయానికి పనిచేసిన అందరికి పేరుపేరునా కూటమి తరుపున ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఎస్.కోట నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాల తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు, మహిళలు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

పెండింగ్ చలానాలపై వాహన తనిఖీలు

విశాలాంధ్ర-రాజాం: రాజాం పట్టణ సీఐ దాడి మోహనరావు ఆదేశాల మేరకు ఈరోజు ఎస్సై వై.రవికిరణ్ సిబ్బందితో అంబేద్కర్ జంక్షన్‌లో ఆటోలు, ద్విచక్ర వాహనాలు తనిఖీ నిర్వహించారు. త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, పెండింగ్ చలాన్లు, పత్రాలు లేని వాహనాలుపై తనిఖీలు నిర్వహించి అపరాధ రుసుం వసూలు చేశారు.

గచ్చలవలసలో కూటమి విజయోత్సవాలు

విశాలాంధ్ర-చీపురుపల్లి: మండలంలోని గచ్చలవలస గ్రామంలో టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామ మల్లిక్ నాయుడు, చీపురుపల్లి నియోజకవర్గం చీపురుపల్లి మండలం ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కిమిడి కళావెంకటరావు చీపురుపల్లి నియోజకవర్గ టీడీపీ కూటమి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఘన విజయం సాధించిన శుభసందర్భంగా కరకాం గ్రామ పంచాయితీ గచ్చలవలస గ్రామంలో కూనబిల్లి సన్యాసిరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సంబరాల్లో తెలుగుదేశం పార్టీ యువనాయకులు,రాష్ట్ర కార్యదర్శి శ్రీ కిమిడి రామ మల్లిక్ నాయుడు ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారని గడిచిన ఐదు సంవత్సరా లలో ఎక్కడ చూసి నా దౌర్జన్యాలు దాష్టీకాలు తప్ప రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని జాడ కాన రాలేదని అన్నారు. విజయనగరం జిల్లాలో టీడీపీ కూటమి బ్రాండ్ స్పష్టంగా కనిపించిందని జిల్లాలో ఎప్పుడూ లేని విధంగా తొమ్మిదికి తొమ్మిది స్థానాలు గెలిచి వైసీపీకి గట్టి గుణపాఠం చెప్పిందని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,గచ్చలవలస గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహంకాలమ్మ అమ్మవారికి ఎమ్మెల్యే కొండపల్లి దంపతులు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని దావాలపేట బూడిపేట గ్రామ పరిధిలోగల మహంకాలమ్మ తల్లి పండగ పురస్కరించుకొని గజపతినగరం ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనివాస్ దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిని ఇక్కడి ప్రజలు విశ్వసిస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు పూజారులు ప్రత్యేక పూజలు, ప్రసాదాన్ని అందించారు అనంతరం ఎమ్మెల్యే మజ్జిగ వితరణను భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంట్యాడ శ్రీదేవి పివివి గోపాల్‌రాజు పొట్నూరు అప్పల రామ్ రెడ్డి ప్రసాద్ జానకి రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది నిర్లక్ష్యంతో వృద్ధుల ఇక్కట్లు

విశాలాంధ్ర-బొబ్బిలి : కొంతమంది రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది నిర్లక్ష్యం వలన బస్సులు నిలుపుదల చేయకుండా వెళ్ళిపోవడం తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఆదివారం రాజాం వెళ్దామని వృద్ధాప్యంలో ఉన్న వృద్ధురాలు , కూతురు కలిసి రాజాం బస్సు కోసం పట్టణం అమ్మి గారి కోనేరు గట్టు వైయస్సార్ బొమ్మ సర్కిల్ వద్ద రూట్ లో బస్సు కోసం నిలుపుదల చేసిన నాలుగు బస్సులు ఆపినప్పటికీ రెండు సెకండ్స్ కూడా ఆపకుండా బస్సులు నిలుపుదల చేయకపోవడంతో రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది పై ప్రయాణికులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పై శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీ సిబ్బంది వృద్ధులు పై విపక్ష చూపుతున్నారని ఇలా అయితే మేము మా ఊరు ఏవిధంగా చేసుకుంటామని ఆవేదన వ్యక్తం చేశారు.

జాతీయ విద్యావిధానం 2020ను అమలు చేయవద్దు

మూఢనమ్మకాల నిరోధక చట్టాన్ని రూపొందించాలి

: బంకురు జోగినాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జాతీయ విద్యా విధానం 2020 అమలు చేయవద్దని మూఢనమ్మకాల నిరోధక చట్టాన్ని రూపొందించాలని మానవ హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ భారత నాస్తిక సమాజం జిల్లా ప్రధాన కార్యదర్శి బంకురు జోగి నాయుడు అన్నారు. శనివారం స్థానిక అమర్‌భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యరంగాలను పూర్తిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహించాలని, ఈ రంగాలను ప్రైవేట్ కార్పోరేట్ శక్తులనుండి రక్షించే విధంగా 2024 ఎన్నికల అనంతరం అధికారం చేపట్టబోతున్న కేంద్ర ,రాష్ట్ర పాలక వర్గాలు తగు చట్టాలను పార్లమెంటు, శాసనసభల ఆమోదంతో రూపొందించాలన్నారు అప్పుడే పెద, ధనిక అనే తేడా లేకుండా విద్య, వైద్య సౌకర్యాలు సక్రమంగా సమకూర్చబడతాయన్నారు. జాతీయ విద్యా విధానం-2020 ఆరేళ్ల వయస్సు దాటిన అనంతరమే 1వ తరగతి చదవాలని, 8వ తరగతి నుంచి విద్యార్థులు వారికి నచ్చిన వృత్తి విద్యను ప్రతీ నెలా పదిరోజులు బయట నేర్చుకోవాలని నిర్దేశిస్తుంది. అంటే మధ్యయుగం నాటి కులవృత్తులను పరోక్షంగా పిల్లలపై జాతీయ విద్యా విదానం బలవంతంగా రుద్దుతుందన్నారు. ఇది కుల వ్యవస్థను బలోపేతం చేస్తుందని ఆరోపించారు. సామాన్య ప్రజలతో పాటు విద్యావంతులైన మేథావుల, మెదడులు కూడా మూఢనమ్మకాలతోను, మత విశ్వాసాలతోనూ ప్రస్తుతం నిండిపోయిందన్నారు. మానవ సమాజాన్ని శాస్త్రీయ పద్దతిలో తీర్చిదిద్దాలని భారత రాజ్యాంగం నిర్దేశిస్తున్నందున భారత పార్లమెంట్ లో మూఢ నమ్మకాల నిరోధక చటాన్ని రూపొందించి అమలుచేయాలని మానవ హక్కుల వేదిక, భారత నాస్తిక సమాజం నాయకులు కేంద్ర పాలకులను డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఎస్.కోట గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం'

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట శాఖా గ్రంథాలయంలో ఆదివారం "చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే కథలు, తరగతి పుస్తకాలను లైబ్రేరియన్ దామోదర శ్రీధర్ చదివించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచి క్రమశిక్షణతో చదువుకోవాలని, గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే క్యారమ్ బోర్డు, చదరంగం తదితర ఆటలను ఉత్సాహంగా ఆడించారు.

వికాస తరంగిణి ఆధ్వర్యంలో శ్లోకాలు, నీతి కథలు, యోగాసనాల పోటీలు

విశాలాంధ్ర-రాజాం: రాజాం రూరల్ శ్రీకాకుళం రోడ్ శ్రీ యోగా వికాస్ కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు నిర్వహించబడిన శ్లోకాలు, నీతికథలు, యోగాసనాలు పోటీలలో పలువురు విద్యార్థులు పాల్గొని మంచి నైపుణ్యాలు ప్రదర్శించి రాజాం పట్టణంలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టడం జరిగింది.ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు తో పాటు ప్రసంసాపత్రాలని అందజేయడం జరిగింది.విద్యార్థుల్లో నిబిడీకృతమై ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికి తీయడం తో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే ఉద్దేశం తో నెలకొల్పబడిన ఈ సంస్థ తరుపున ఈనాటి కార్యక్రమానికి రాజాం కి చెందిన వికాస తరంగని సెంట్రల్ కమిటీ మెంబర్ టిటివి.రమణ మూర్తి (బుస్కి మాస్టర్), రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కొత్త సాయి కుమార్,రెడ్ క్రాస్ మెంబర్ పి. చైతన్య కుమార్,ఫ్యాప్టో జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్ మోహన్, గడే అప్పలనాయుడు, మురుపాక గణేష్, ఉపాధ్యాయ నాయకులు వై.వి. రమణ మాస్టర్, శ్రీ యోగా వికాస్ సంస్థ రాజాం నిర్వాహకులు కొరికాన శ్రీనివాసరావు, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్‌దారుల సమస్యలు పరిష్కరించాలి

ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఎస్ చిరంజీవి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరిస్తారని ఆశిద్దామని ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ చిరంజీవి అన్నారు. ఆదివారం కేవిల్ పురం వద్ద ఉన్న యూత్ హాస్టల్లో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు ఎం బలరాం నాయుడు అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి ఎన్ వి పైడిరాజు నిర్వహణలో జరిగింది.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ చిరంజీవి మాట్లాడుతూ నూతన ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్ దారుల సమస్యలను పరిష్కరిద్దామని ఆశిద్దాం అన్నారు.జీవో నెంబర్ 117 రద్దు చేయాలని,ఇంగ్లీష్ మీడియం తో పాటు తెలుగు మీడియం కూడా కొనసాగించాలన్నారు. ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలలో వేరువేరుగా నిర్వహించాలన్నారు. పాఠశాల ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ను బదిలీ చేయాలన్నారు. సర్వీసెస్ సమస్యలు పరిష్కరించాలని సిపిఎస్ రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కె సుబ్బారెడ్డి, వై సత్యం, ఏ సదాశివరావు, డి ఈశ్వరరావు, ఆర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం శాఖా గ్రంథాలయంలో ఆది వారం చిన్నతనం నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని స్థానిక గ్రంథాలయ అధికారి సి.హెచ్ కృష్ణమూర్తి అన్నారు. గ్రంథాలయంలో ఆదివారం నిర్వహించిన కార్య క్రమం సందర్భంగా చదవడం మాకిస్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలతో కథలు పుస్తకాలు, పురాణ ఇతిహాసాలు గ్రంథాలయం లో ముఖ్య అంశాలను

రాజాం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణికుల పాట్లు

ఆర్టీసీ ఆదాయంపై పెట్టిన దృష్టి ప్రయాణికులపై లేదు: ప్రయాణికులు విమర్శ

విశాలాంధ్ర-రాజాం: విజయనగరం జిల్లా రాజాంలో కొత్తగా నిర్మించిన ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ఐదు, ఆరు మండలాల ప్రజలు పరిసర ప్రాంతాలకు, దూర ప్రాంతాలకు నిత్యం ప్రయాణాలు సాగిస్తూ ఉంటారు. నిలబడేందుకు నీడ ఉన్నా కనీసం చంటిబిడ్డలతో వచ్చిన తల్లులు, గర్భిణీ స్త్రీలు, వృద్దులు, వికలాంగులకోసం కనీసం కూర్చోడానికి బెంచీలు లేక, నేలపైన కూర్చోలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గత కొద్ది నెలలక్రితం కాంప్లెక్స్ ప్రారంభోత్సవ సమయంలో ఆర్టీసీ అధికారులు తూతూ మంత్రంగా 12 బెంచీలు వేసి చేతులు దులుపుకున్నారు. బెంచీలు విషయంపై విజయనగరం ఆర్టీసీ అధికారులను కొద్దిరోజుల క్రితం రాజాం విశాలాంధ్ర పత్రిక ప్రతినిధి ఫోన్ లో వివరణ కోరగా ప్రస్తుతానికి అవి ఏర్పాటు చేశాము మరికొద్ది రోజులలో మరి కొన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. విషయం తెలిపి సుమారు రెండు నెలలు పైన అయినా ఇంతవరకు బెంచీలు ఏర్పాటు చేయకపోవడంపై ప్రయాణికులపై ఆర్టీసీ వారి నిర్లక్ష్యంపై నిదర్శనం.

ఉన్నదే కాంప్లెక్స్ కు అరకొర స్థలం అందులో కాంప్లెక్స్ మధ్యలో దుకాణాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు ఆదాయంపై పెట్టిన దృష్టి ప్రయాణికుల సౌకర్యంపై పెట్టలేదని ప్రయాణికులు విమర్శిస్తున్నారు. అధికారులు కాంప్లెక్స్ మధ్యలో దుకాణాలు ఏర్పాటుచేయకుండా, పాత బస్టాండ్ వైపు కొత్తగా నిర్మించిన ప్రహరీ గోడ వైపు దుకాణాలు ఏర్పాటు చేసుకుంటే అందరికీ సౌకర్యంగా ఉంటుందని ప్రయాణికులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాంప్లెక్స్ మధ్యలో దుకాణం ఏర్పాటు చేయకుండా కాంప్లెక్స్ మధ్యలో ప్రయాణికులకు కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు చేస్తారని కోరుతున్నారు.

ఆరోగ్య ఫలప్రదాయిని నేరేడు

బహిరంగ మార్కెట్లో లభిస్తున్న నేరేడు పండ్లు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రకృతి ప్రసాదించే పండ్లజాతుల్లో ఒక టైన ఆరోగ్య ఫల ప్రదానియగా పిలిచే నేరేడు పండును సక్రమంగా వినియోగిస్తే ఆరోగ్యానికి సంపూర్ణంగా మేలు చేయడంతో పాటు శరీరంలో ఏర్పడే అనేక అనారోగ్య సమస్యలను తీరుస్తుంది. ముఖ్యంగా ఇవి ఆరోగ్యపలప్రదాయనిగా పేరుపొందింది. ఇవి ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఉండే రైతులు ఈ సమయంలో మార్కెట్లకు తీసుకువచ్చి అమ్ముతుంటారు. వీటి విలువ బహిరంగ మార్కెట్లో సుమారు 150 నుండి 200 వరకు అమ్ముతుంటారు. పట్టణంలో మూడు లాంతర్లు గంటస్తంభం కోట తదితర ప్రాంతాలలో వీటిని కొనుగోలు చేస్తూ ఉంటారు నేరేడు పండ్లలో ఐరన్, కాల్షియం, పొటాషియంతో పాటు ఎ,సి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటి వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి సీజనల్ వ్యాధుల బారి నుంచి రక్షణ కలుగుతుందని నమ్మకం. మూత్ర సమస్యల నియంత్రణతో పాటు మధుమేహం అదుపులో ఉంటుంది. కిడ్నీలను శుభ్రపరుస్తుంది. మూత్రాశయంలో ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. కాలేయంపనితీరును మెరుగుపర్చడంతో పాటు శుభ్రపరుస్తుంది.నేరేడు పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు గుండెకు, మెదస్సులను, రుగ్మతలను దూరం చేస్తుంది. రుచిలో మేటిగా ఉండే నేరేడు పండు మాత్రమే కాకుండా ఆకులు, చెట్టు బెరడు కూడా శరీరానికి చక్కని మేలు చేస్తాయని పెద్దలు చెబుతూ ఉంటారు. నేరేడుపం దులో అత్యధిక పోషకాలు ఉన్న నేపథ్యంలో పండు రూపం లోనే కాకుండా ఆరోగ్య పానీయాలు, జామ్లు, ఐస్క్రీమ్ తయారు చేసుకోవచ్చు. నేరేడు కాయలను వెనిగర్, వైన్ తయారీలో ఉపయోగిస్తారు. సంప్రదాయ ఆయుర్వేద వైద్య విధాన పరంగా అనేక ఔషధ లక్షణాలు కలిగి ఉన్న నేరే డుకు అత్యంత ప్రాముఖ్యం ఉంది. ప్రస్తుత సీజన్లో రోజుకు ఒక్కటి చొప్పున నేరేడు పండు తింటే ఎటువంటి వ్యాధులైన దూరంగా ఉంటాయని నమ్మకం. కడుపులో పేరుకుపోయిన మలినాల ను బయటకు పోవడానికి, పేగుల్లో చుట్టుకుపోయిన వెంట్రుకలను కరిగించడానికి నేరేడు పండు దోహద పడుతుంది. నేరేడు పండులో విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్క లంగా ఉంటాయి. ఇవి శరీరంలో సంభవించే అనేక రుగ్మతలను నివారిస్తాయి. అన్ని వేళల్లో ఆరోగ్యానికి నేరేడు పండు భరోసా కల్పిస్తుంది.

గ్రావెల్ మట్టి, ఇసుక అక్రమ తరలింపులు ఇకనైనా నిలిచేనా?

విశాలాంధ్ర-వంగర: మండలంలో గ్రావెల్ ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు కొత్త ప్రభుత్వాంలో నైనా నిలిచేనానన్నది వేచి చూడాలి. ఇప్పటివరకూ వీటి తరలింపులు యధేచ్చగా జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎవ్వరూ పట్టించుకోవకపోవటంతో ప్రభుత్వ అనుమతులు కానీ, ఏమి లేకుండా ఇష్టానుసారంగా తరలింపు జరుగుతున్నాయి. ఏ విధంగా ఎవరికి ఎప్పుడు అవసరం అనుకుంటే ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు తరలింపులు చేస్తున్నారని స్థానికులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. ఇసుక, గ్రావిల్, మట్టి తవ్వకాలకు ఏ విధమైన అడ్డూ, అదుపూ లేకపోవటం వల్ల ఎవరికి ఏది అవసరమై నానూ ఇష్టం వచ్చినట్లు అక్రమంగా తరలించుకుపోతున్నారు. వివరాల్లోకి వెళితే... మండలంలో నాగావళి నది నుండి వంగర, రేగిడి, వీరఘటం మండలాల నుండి అనేక గ్రామాల నుంచి ఇసుకను నిత్యం తరలిస్తున్నారు. వంగర మండలంలో ఓనె అగ్రహారం, సంగాం, వీవీ అర్ పేట, తలగాం, శివ్వాం తదితర రేవులనుండి, వీరఘట్టం మండలం బిటివాడ, తలవరం, నందివాడ, కడకెళ్ళ తదితరరేవుల నుండి తరలిస్తున్నట్లు కనిపిస్తుంది. నాగావళి నదిలోనే రేగిడి మండలం తునివాడ రేవు నుంచి తరలుతుంది. అంతే కాకుండా పలు వద్ద నుండి నాటుబళ్లతో ఆయా గ్రామాల మరుమూలలో ఇసుకను తర లిస్తే, అచ్చట నుంచి అనునిత్యం ఇసుక నుట్రాక్టర్లకు లోడుచేసి అవసరమైన వారికి తరలిస్తుంటున్నారు. రాత్రి లేదు, పగల అనే తేడాలేకుండా చుట్టూ ఉన్నటువంటి గ్రామాలవారు ఈ అక్రమ ఇసుకను తరలిస్తూ జేబులు నింపుకొంటున్నారు. అంతేకాకుండా వేఘావతి నదిలో కోనంగిఇసుకను తరలిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. కింజంగి, ఇరువాడ బ్యాధితర వద్ద నుంచి అక్రమ ఇసుకను తరలిస్తున్నారు. మండలంలో సువర్ణ ముఖీ నది నుంచి కొండ చాకరాపల్లి, గౌరీపురం, నారాయణపురం తదితర రేవుల నుంచి ఇసుకను నిత్యం అక్రమంగా తరలించుకుపోతున్నారు.ఈ విధంగా అక్రమంగా ఎవరికి నచ్చినట్లు వారు ట్రాక్టర్లతో పెరుగుతున్న ప్పటికీ సంభందిత అధికారులు జాడ కనిపించలేదు. దీంతో ఎల్లవేళలా అక్రమ ఇసుక తరలింపు సాగుతోంది. ఎవ్వరూ పట్టించుకోక పోవటంవల్ల పోటాపోటీగా ఇసుకను తరలిస్తున్నారాన్న విమర్శలున్నా యి. అంతేకాకుండా నాగావళి నది నుండియే వీవీఆర్ పేట, శివ్వాంతలగాం రేవుల నుండి అక్రమార్కులు ఇసుకతరలింపుకు అడ్డూ, అంతే కాకుండా ప్రభుత్వ భూముల్లో మట్టి తవ్వకాలు కారి ట్రాక్టర్లతో తరలించుకు పోతున్నారు. లోతట్టు ప్రాంతాలను ఎత్తు చేయటానికి, ఇటుక తయారుచేసి విక్రయాలు చేసి,ఇటు ఇటుక తయారీదారులు, అటు జేసీబీ ఓనర్లు, ట్రాక్టర్ అధినేతలు జేబులు నింపు కొంటున్నారు. ఎవరికి మట్టి అవసరమయితే వెంటనే జేవిబీ నిర్వాహకులు ప్రభుత్వ భూముల్లో,అంతే కాకుండా నాగావళి, సువర్ణముఖీ నది పరివాహక ప్రాంత నేలల్లో రాత్రింబవళ్ళు యధేచ్చగా తవ్వకాలు జరిపి ట్రాక్టర్లతో విక్రయిస్తుపాడు నుండి వేగావతి నదిలో జేసీబీలు తవ్విన్నారు.ఇదిలా ఉండగా గ్రావెల్ మండలంలో వంగర, మగ్గూరు, బంగారువలస, కొప్పరవలస, కొండ చాకరాపల్లి, రుషింగి చిన రాజులుగు మ్మడ,వీవీ అర్ పేట తదితర గ్రామాల నుండి గ్రావిల్ తరింపులు జరుగుతున్నాయి. ఇసుక కంటే మూడు నదులు నుండి నిత్యం ఇసుక ఏదో ఒక నదినుండి అక్రమార్కులు ఇసుకను తరలిస్తున్నారు. అంతే కాకుండా గ్రావెల్ కొండలు అధికంగా ఈ మండలంలో ఉన్నన్ని ఎక్కడా లేక పోవటంతో ఈ మండలం చుట్టూ ఉన్న మన్యం పార్వతీపురం జిల్లాకు సంబందించిన బలిజిపేట, వీరఘట్టం, గరుగుబిల్లి, రేగిడి, రాజాం మండలాలలకు సంబంధించిన వివిధ గ్రామాల్లో రోడ్లు, ఇల్లు, తదితర పనులకు తరలిస్తుంటారు. ఈ విధంగా అన్ని రకాలుగా గ్రావెల్,ఇసుక,మట్టి మూడింటినీ తరలిస్తున్న ప్పటకీపట్టించుకొనే దాతేలేరన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. గ్రావిల్ తవ్వకాలు వల్ల కొండలు పిండియి పోతున్నాయి.వీటిని అడ్డుకొనే వారెవ్వరో, ఎప్పుడో, చూడాలి. కొత్త ప్రభుత్వం అధికారంలోనైనా అక్రమ తరలింపు లకు పులిస్టాప్ పడుతుందా నాన్నది మరికొద్ది రోజుల్లో తెలియనుంది.

జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో నారాయణ కళాశాల విద్యార్థుల ప్రతిభ

కళాశాల సిబ్బందికి అభినందనలు

విశాలాంధ్ర- విజయనగరం టౌన్ : జేఈఈ అడ్వాన్స్ ఫలి తాలలో విశాఖ పట్నం నారాయణ వసతి గృహంలో చదువుతున్న విజయనగరం పట్టణానికి చెందిన జేఈఈ అడ్వాన్స్ ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరీలో10,000 లోపు 23 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు ఉత్తరాంధ్ర డీన్, డీజీఎం డి హనుమంతరావు, విజయనగరం జిల్లా ఏజీఎం ఆర్ విశ్వేశ్వరరావు తెలిపారు. విజయం పొందిన వారిలో మజ్జి రిషి వర్ధన్ 59, బి భరత్ కుమార్ 516, ఏ హేమంత్ 521, పి రేవంత్ సాయి 535, ఎం భాను ప్రకాష్ 703, డి మాధవరావు 889, పి సృజన నారాయణ 996,బి కావ్య 1618, డి రేవంత్ ఈశ్వర్ 1998, వీరితోపాటు ఉత్తరాంధ్ర జిల్లాలలో నారాయణ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. ప్రతి ఏటా నారా యణ కళాశాల విద్యార్థులు అన్ని రంగాలలో విజయాలు పొందడం జరుగుతుందన్నారు. ఇటువంటి విజ యాలకు కారణమైనటువంటి సిబ్బందికి విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలుపుతున్నామన్నారు